జన సంక్షేమం కోసం

మోదీ ప్రభుత్వ 70 చర్యలు

పేదల కోసం

"మా ప్రభుత్వం పేదలకోసమే. మేం అందరికీ అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకున్నాం. పేదలకు అభివృద్ధి, అవకాశాల ద్వారాలు తెరుచుకున్నాయి. అందువల్ల వారు భారత్ మార్పునకు నాయకులు అవుతారు."

**-నరేంద్ర మోదీ**

ప్రధాన మంత్రి జన-ధన్ పథకం

ఇది బ్యాంకు ఖాతా లేని కుటుంబాల కోసం. ఖాతా తెరవడానికి డబ్బు లేని వారి కోసం. అలాంటి వారి కోసం బ్యాంకులో డబ్బు నిలవ లేకుండా (జీరో బాలెన్స్) బ్యాంకు ఖాతాలు తెరవాలని ప్రధాన మంత్రి ఆదేశం జారీ చేశారు. ఖాతాదార్లు 90 రోజులలోగా ఒక్క సారి అయినా తమ ఖాతాలో లావాదేవీ నిర్వహిస్తే వారికి అదనంగా ఒక లక్ష రూపాయల ప్రమాద బీమా కూడా అందుబాటులో ఉంటుంది.

విజయాలు

1. బ్యాంకుల్లో 40 వేల కోట్ల రూపాయల కన్నా ఎక్కువ జమ అయ్యాయి.
2. ఈ పథకం కింద ఇంతవరకు 22 కోట్ల 65 లక్షల బ్యాంకు ఖాతాలు తెరిచారు.
3. ఖాతాలో జీరో బాలెన్స్ తో 5 కోట్ల 48 లక్షల ఖాతాలు తెరిచారు.

"మేం జన-ధన్ యోజన పథకం ద్వారా 20 కోట్ల మందిని బ్యాంకింగ్ పరిధిలోకి తీసుకొచ్చాం. ఈ సంఖ్య అనేక దేశాల మొత్తం జనాభా కన్నా ఎక్కువ. ఈ కోట్లాది మంది ఇప్పుడు బ్యాకింగ్ వ్యవస్థలో భాగం. వారికి ఇప్పుడు వడ్డీ రేటు మొదలైన మాటలకు అర్థాలు తెలుసు."

-నరేంద్ర **మోదీ**

ప్రధాన మంత్రి సురక్షా బీమా పథకం

ఈ పథకం ప్రమాదాల వల్ల మరణాలకు వర్తిస్తుంది. ఈ పథకం కింద ఏడాదికి కేవలం 12 రూపాయలు చెల్లిస్తే ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి రూ. 2 లక్షలు అందుతుంది. శాశ్వత అంగవైకల్యం - రెండు చేతులు, కాళ్లు, కళ్లు పోయినప్పుడు ఒక లక్ష రూపాయలు అందుతాయి. ఇంత తక్కువ ప్రీమియంతో ఇంత ఎక్కువ మొత్తం అందించే విశిష్టమైన పథకం ఇది.

విజయాలు

9 కోట్ల 40 లక్షల మంది ఈ పథకంతో లబ్ధి పొందుతున్నారు.

"ఇలాంటి పథకాలు ప్రారంభం అవుతున్నాయి. అమలులోకి వస్తున్నాయి. ఇది పేదలపట్ల మన బాధ్యతల్లో ఒక భాగం. పేదలపట్ల సంవేదనల్లో ఒక భాగం. మనం ఎంత అభివృద్ధి సాధించినా, ఎన్ని ఎత్తులకు ఎదిగినా, ఎంత సాధించినా ఈ ఫలితాలు పేదల గుడిసెల దాకా అందకపోతే ఆ అభివృద్ధి అసమగ్రమైందే.

**-నరేంద్ర మోదీ**

ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన

ఈ పథకం ప్రకృతి విపత్తులు, ప్రమాదాలకు రెండింటికీ వర్తిస్తుంది. 330 రూపాయలు చెల్లిస్తే కుటుంబానికి రెండు లక్షల రూపాయలు చెల్లిస్తారు.

విజయాలు

దాదాపు 3 కోట్ల కుటుంబాలు ఈ పథకం వల్ల లబ్ధి పొందుతున్నాయి.

"ఒక వ్యక్తి సంవత్సరంలో 330 రూపాయలు చెల్లించడం కష్టం కాదు. కాని సమాజానికి భద్రత కల్పించడం కోసం ఇదేమంత పెద్ద పని కాదు."

**-నరేంద్ర మోదీ**

అటల్ పింఛన్ పథకం

ఏ రకమైన పింఛన్ సదుపాయం లేని వారి కోసం ఈ పథకం ఉద్దేశించింది. ఇలాంటి వారు ప్రతి నెలా కొద్దిగా డబ్బు జమ చేసి రూ. 1000 నుంచి 5000 దాకా పింఛన్ పొందవచ్చు.

విజయాలు

2015 డిసెంబర్ దాకా తెరిచే ఖాతాల్లో ప్రీమియంలో 50 శాతం ప్రభుత్వం చెల్లిస్తుంది.

"నేను ప్రధాన సేవకుడిగా వచ్చాను. అందుకే ఇప్పుడు అమలు చేస్తున్న పథకం యువకుల కోసం ఉద్దేశించింది. మీకు 60 ఏళ్లు వస్తే మీకు ఎవరి ఆసరా అవసరం కాకూడదు."

**-నరేంద్ర మోదీ**

దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ అంత్యోదయ యోజన

ఇది స్వయం సహాయక సంస్థల ద్వారా స్వయం ఉపాధి కోసం ఉద్దేశించింది. దీని వల్ల వారి జీవన స్థాయిలో అభ్యున్నతి సాధించడానికి ఉద్దేశించింది. 5 లక్షల 31 వేల రూపాయల స్వయం సహాయక బృందాలు ఇంతవరకు ఇందులో భాగస్వాములయ్యాయి.

విజయాలు

59 లక్షల కుటుంబాలు ఈ పథకంలో చేరి లబ్ధి పొందుతున్నాయి.

"2022లో దేశం 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోబోతోంది. అందువల్ల మనం సుపరిపాలన ఉన్న దేశాన్ని నిర్మించాల్సి ఉంది. దాని వల్ల సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి సాదిస్తాయి."

**--నరేంద్ర మోదీ**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన

ఈ పథకం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి ఉద్దేశించింది. మహిళ సగం జీవితం వంటగదిలో ఇంధనం సమకూర్చడానికే సరిపోతుందన్నది వాస్తవం. దీని వల్ల యుక్త వయస్సులోనే వారి కంటి చూపు దెబ్బతింటోంది. వారి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని ప్రధాన మంత్రి ధనవంతులు సబ్సిడీ గ్యాస్ వదులుకోవాలని సూచించారు. సంపన్నులు వదులుకున్న సబ్సిడీ గ్యాస్ ను పేద

మహిళలకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని సంకల్పించారు. ఈ పథకం కింద వచ్చే మూడేళ్లలో 5 కోట్ల పేద మహిళలకు 5 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం సాధ్యం అవుతుంది. ఈ పథకం కింద వచ్చే మూడేళ్లలో 5 కోట్ల పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

విజయాలు

1. ప్రధాన మంతి సూచన మేరకు కోటీ 25 లక్షల మంది ఎల్.పి.జి. గ్యాస్ సబ్సిడీ వదులుకున్నారు.
2. ఈ పథకం కింద 30 లక్షల కనెక్షన్లు ఇవ్వడం జరిగింది.

"పేద తల్లి కట్టెల పొయ్యితో వండుతుంది. దీని వల్ల ఆ మహిళల శరీరంలో 400 సిగరెట్ల పొగ పీల్చిన ప్రభావం పడుతుంది. నేను అలాంటి మహిళల, పిల్లల బాధ అనుభవించి వచ్చిన వాడిని. అందువల్ల అలాంటి పేద మహిళలకు కష్టదాయక జీవనం నుంచి విముక్తి కల్పించాల్సి ఉంటుంది."

**--నరేంద్ర మోదీ**

దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన

స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తర్వాత కూడా 18 వేల 500 గ్రామాలు చీకట్లోనే ఉన్నాయి. అక్కడికి విద్యుత్ స్తంభాలు చేరనే లేదు. ఈ పథకం కింద ఇలాంటి గ్రామాలన్నింటికి వెయ్యి రోజులలోగా విద్యుత్ సరఫరా అందజేస్తామని ప్రధానమంత్రి ప్రకటించారు.

విజయాలు

ఇప్పటి వరకు 9874 గ్రామాలకు విద్యుత్ సరఫరా అందజేశారు

"ప్రతి ఇంట్లో విద్యుత్తు అందనంత వరకు సామాన్యులకు అభివృద్ధి ఫలితాలు అందవు."

**--నరేంద్ర మోదీ**

ఉజాలా:

ఉజ్వలమైన వెలుగు - అందరికీ ఎల్.ఇ.డి.

ఈ పథకం కింద ప్రజలకు ఎల్.ఇ.డి. బల్బులు అందజేస్తున్నారు. 2019 నాటికి సాంప్రదాయిక బల్బుల స్థానంలో 77 కోట్ల ఎల్.ఇ.డి. బల్బులు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని వల్ల విద్యుత్తు బిల్లులలో 40 శాతం మిగులు ఉంటుందని అంచనా.

విజయాలు

1. 2016 జులై 23 వరకు 13 కోట్లకన్నా ఎక్కువగా ఎల్.ఇ.డి. బల్బులు సరఫరా అయినాయి.
2. ప్రతి రోజు 19 కోట్ల విద్యుత్తు చార్జీలు ఆదా అవుతున్నాయి.

"కొత్త విద్యుత్ బల్బు వచ్చింది. దాన్ని ఎల్.ఇ.డి. అంటారు. దాన్ని వాడితే ఎక్కువ వెలుతురు రావడమే కాక విద్యుత్తు బిల్లు కూడా సగం కన్నా ఎక్కువ తగ్గుతుంది."

**--నరేంద్ర మోదీ**

పహల్ (ప్రత్యక్ష బదలాయింపు ప్రయోజనం)

ప్రభుత్వం అమలు చేసే అనేక పథకాల వల్ల ఒనగూడే మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేస్తారు. ఈ మొత్తం బదలాయింపులో అవినీతి జరుగుతోందన్న ఫిర్యాదులు ఎక్కువగా ఉండేవి. ఈ ఫిర్యాదులు లేకుండా చేయడానికి పహల్ పథకం ప్రారంభించడం జరిగింది. దీని వల్ల లబ్ధిదారులకు అందవలసిన మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది. ఈ పథకం వల్ల కమిషన్లు కాజేసే మధ్యవర్తుల వ్యవహారం సమాప్తం అయింది. లబ్ధిదారులకు పూర్తి మొత్తం అందుతోంది.

విజయాలు

1. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల ప్రకారం ఇది ప్రపంచంలోనే అతి పెద్ద నగదు బదిలీ పథకం.
2. ఇప్పటి వరకు ఈ పథకం కింద 35000 కోట్ల కన్నా ఎక్కువ మొత్తం లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా జమ చేయడం జరిగింది.

"పహల్ పథకం వల్ల నల్ల బజారు అంతం అవుతుంది. సబ్సిడీ మొత్తం మరింత సమర్థంగా ప్రజలకు అందుతుంది. జాతి నిర్మాణంలో దీనికి అత్యంత ప్రాధాన్యం ఉంది."

**--నరేంద్ర మోదీ**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణాలు)

ప్రతి వ్యక్తికి తన జీవితంలో సొంత ఇల్లు సమకూర్చుకోవాలన్న కల ఉంటుంది. కాని ఇల్లు సంపాదించడానికి డబ్బు లేనందువల్ల నిరాశకు గురవుతారు. ఈ నిరాశను దూరం చేయడానికే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం రూపొందింది. ఈ పథకం కింద 2022 నాటికి పట్టణాలలో 2 కోట్ల ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఈ పథకం వర్తించే లబ్ధిదారుల్లో 95 శాతం మంది ఆర్థికంగా వెనుకబడిన వర్గానికి చెందిన వారే.

విజయాలు

ఇప్పటి వరకు 6 లక్షల 80 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి అయింది.

"ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గోడలు కట్టడానికి పరిమితమైంది కాదు. ఇది పేదల కలలను సాకారం చేయడానికి ఉద్దేశించిన అతి పెద్ద కార్యక్రమం."

**--నరేంద్ర మోదీ**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)

పట్టణాలలో ఉండే వారికోసం ఉద్దేశించిన పథకం తరహాలోనే గ్రామీణ ప్రాంతాల వారికి కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన రూపొందించారు. దీనిలో భాగంగా వచ్చే మూడేళ్ల కాలంలో ఒక కోటి ఇళ్లు నిర్మిస్తారు. ఇళ్లు నిర్మాణానికి ఇంతకు మునుపు ఉన్న 25 చదరపు మీటర్ల స్థలాన్ని 25 చదరపు మీటర్లకు పెంచారు. ఇళ్ల నిర్మాణానికి అందిస్తున్న సహాయాన్ని పెంచి ఒక లక్ష 20 వేల సహాయం అందిస్తున్నారు.

విజయాలు

2016 మార్చి 23న మంత్రి వర్గం ఇందుకోసం 81 వేల 975 కోట్లు మంజూరు చేసింది.

"రాష్ట్రాలు, కేంద్రం కలిసి ఈ పథకం అమలు చేస్తాయి. దేశంలోని నిరుపేదలకు తలదాచుకోవడానికి గూడు ఏర్పాటు చేస్తాం. ఈ ఇళ్ల నిర్మాణం ద్వారా వారి కలలను నిజం చేస్తాం."

**--నరేంద్ర మోదీ**

దీన్ దయాళ్ కోచ్ పథకం

ఈ పథకం ప్రకారం రైళ్లలో రిజర్వేషన్ లేకుండా దూర ప్రాంతాలకు వెళ్లే వారికోసం దీన్ దయాళ్ రైలు పెట్టెలు ఏర్పాటు చేస్తారు. ఈ రైలు పెట్టెల్లో మంచి నీళ్ల సదుపాయం నుంచి సామాన్లు భద్రపరుచుకునే ఏర్పాట్ల వంటి 13 సదుపాయాలు ఉంటాయి. ఈ ఏడాది 700 రైలు పెట్టెలు నిర్మించాలని సంకల్పించారు. ఈ కొత్త రైలు పెట్టెలు పేదలకు కొత్త ప్రయాణ అనుభవం కలిగిస్తాయి.

విజయాలు

మొదటి దీన్ దయాళ్ రైలు పెట్టె నిర్మాణం పూర్తి అయింది.

"అభివృద్ధి సాధించడానికి నా గీటు రాయి అత్యంత సులభమైంది. అభివృద్ధి వల్ల అత్యంత నిరుపేదలకు ఎలా ప్రయోజనం కలుగుతుందన్నదే ఆ గీటు రాయి. నా ఆర్థిక కలాపాల కేంద్ర బిందువు పేద ప్రజలే."

**--నరేంద్ర మోదీ**

అంత్యోదయ ఎక్స్ ప్రెస్

ఈ పథకం కింద ఒక కొత్త రైలు నడుపుతారు. దాని పేరు అంత్యోదయ ఎక్స్ ప్రెస్. ఇది పూర్తిగా రిజర్వేషన్లు లేని రైలు. ఇది సూపర్ ఫాస్ట్ రైలు. ఈ రైలు వల్ల భారతీయ రైల్వేలు మారుతున్న తీరు ప్రజలకు తెలుస్తుంది. ఈ రైలు ప్రయాణికుల కోసం భారతీయ రైల్వేలు మెరుగైన సదుపాయాలు కల్పించే ప్రయత్నంలో ప్రధాన భూమిక నిర్వహిస్తుంది.

విజయాలు

1. ఈ ఏడాది 5 అంత్యోదయ ఎక్స్ ప్రెస్ రైళ్లు ప్రవేశ పెట్టాలనుకుంటున్నారు.
2. మొదటి రైలు 2016 అక్టోబర్ కల్లా ప్రారంభం అవుతుంది.

"రైళ్లు భారత ఆర్థిక వ్యవస్థ గమనాన్ని పెంచే మార్గం. చాలా తక్కువ సమయంలోనే ఈ రైలు కార్యక్రమం పూర్తి అవుతుందన్న నమ్మకం నాకు ఉంది. రైళ్ల నవీనీకరణ సాధ్యం అవుతుంది."

**--నరేంద్ర మోదీ**

రైతుల కోసం

"మా ప్రణాళికల రైతుల జీవితంలో గుణాత్మక మార్పు తీసుకురావడానికి ప్రధానంగా ఉద్దేశించినవి. ఇవి భారత్ ను మార్చడంలో మహత్తరమైన పాత్ర నిర్వహిస్తాయి."

**-నరేంద్ర మోదీ**

ప్రధానమంత్రి పంటల బీమా పథకం

మొట్ట మొదటి సారి ప్రభుత్వం ఇలాంటి పంటల బీమా పథకం అమలు చేస్తోంది. ఇందులో రైతులు చెల్లించవలసిన ప్రీమియం మొత్తాన్ని తగ్గించి వారికి అందే మొత్తం పెంచారు. ఇందులో విత్తడానికి ముందు, పంట కోతల తర్వాత కలిగే నష్టాన్ని భర్తీ చేసే సదుపాయం ఉంది.

విజయాలు

1. రైతులు ఖరీఫ్ లో 2 శాతం, రబీలో 1.5 శాతం ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. మిగతా ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుంది.
2. దీనికి పరిమితి తొలగించారు. ఎలాంటి కోతలు లేకుండా పూర్తి బీమా మొత్తం అందుతుంది.
3. 50 శాతం మంది రైతులకు ఈ పథకం వర్తింప చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

"రైతుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి పంటల బీమా పథకం రైతుల జీవితంలో భారీ మార్పు తీసుకువస్తుందన్నది నా నమ్మకం."

**-నరేంద్ర మోదీ**

ప్రధానమంత్రి కృషి సీంచాయీ యోజన

“ప్రతి చేనుకు సాగు నీరు" అన్నది ఈ ప్రభుత్వ లక్ష్యం. ఈ పథకం కింద అన్ని గ్రామాలలో అన్ని రకాల నీటి వనరులను వినియోగించుకుని సాగు నీరు అందని పొలాలకు నీరు అందించడం లక్ష్యం.

విజయాలు

1. 5 ఏళ్లలో 50 వేల కోట్లు ఖర్చు చేస్తారు.
2. ఈ పథకాన్ని ప్రధానమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తారు.

"సాగు నీరు, సేద్య భూమి అన్న రెండు అంశాలు య్వవసాయానికి అత్యంత ప్రధానమైనవి. దీనికి తగినన్ని నిధులు కేటాయించాలి."

**-నరేంద్ర మోదీ**

భూసార కార్డ్ యోజన

రైతుల కోసం భూసార కార్డు పథకం ప్రారంభించారు. ఇది మహత్తరమైన పథకం. మనుషుల ఆరోగ్యం చెడిపోయినట్టుగానే భూసారం కూడా తగ్గుతూ ఉంటుంది. క్రిమినాశక ఔషధాలు అధికంగా వాడినందువల్ల భూసారం క్షీణిస్తూ ఉంటుంది. ఈ పథకం కింద ప్రతి రైతు భూమి సారాన్ని పరిక్షిస్తారు. భూమిలో ఏ పోషకాలు తక్కువగా ఉన్నాయన్న విషయాన్ని రైతులకు తెలియజేస్తారు. దానికి సహాయం కూడా అందజేస్తారు. భూసారాన్ని పెంచడం వల్ల దిగుబడి పెరుగుతుంది. దేశంలో పంటల ఉత్పత్తి కూడా పెరుగుతుంది.

విజయాలు

1. 1 కోటి 84 లక్షల భూసార కార్డులు పంపిణీ పూర్తి అయింది.
2. సాంకేతిక సహాయం అందించే వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి.
3. 2018 కల్లా రైతులందరికీ ఈ సదుపాయం కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

"భూసారన్ని పెంచడంవల్ల ఉత్పాదకత పెరుగుతుంది. వ్యవసాయ రంగానికి ఊతం వస్తుంది. రైతు సోదరులకు సంపత్తి లభిస్తుంది."

**-నరేంద్ర మోదీ**

విస్తారంగా యూరియా అందుబాటు

ఈ ప్రభుత్వ హయాంలో ఏ రైతుకు కూడా యూరియా కొరత లేదు. 2015-16లో రికార్డు స్థాయిలో 245 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి అయింది. అందరికీ సులభంగా యూరియా అందించగలిగారు.

విజయాలు

కిందటి సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది యూరియా ఉత్పత్తి 20 లక్షల టన్నులు అధికంగా ఉంది.

"మన రైతులు దేశానికి గర్వకారణం. 2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు కావాలన్నది మా కల."

**-నరేంద్ర మోదీ**

వేప పూత ఉన్న యూరియా

వేప పూత ఉన్న యూరియా అంటే యూరియా ప్రతి రేణువులో వేప పూత ఉంటుంది. దీనివల్ల భూమిలో యూరియా నెమ్మదిగా చేరుతుంది. పంటకు నత్రజని ఎక్కువగా అందుతుంది. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం 10-15 శాతం పెరుగుతుంది. యూరియా తక్కువ ఖర్చు అవుతుంది.

విజయాలు

సంపూర్ణమైన యూరియా అందించడం కోసం 2015 మే నుంచి వేప పూత ఉన్న యూరియా ఉత్పత్తిని నిర్బంధం చేశారు. దీనివల్ల యూరియాను బ్లాక్ మార్కెట్ లో అమ్మడం తగ్గింది.

"ఇంతకు ముందు రైతులకు అందవలసిన యూరియా దొంగ చాటుగా రసాయనిక కర్మాగారాలకు చేరేది. రైతుల పేరుతో సబ్సిడీ కూడా కాజేసే వారు. యూరియాకు వేప పూత పూయడం వల్ల అది వ్యవసాయానికి తప్ప మరెందుకు పనికి రాదు. వేప పూత ఉన్న యూరియా వాడడం వల్ల ఇంతకు ముందు పది కిలోలు వాడే చోట ఇప్పుడు ఏడు కిలోలు వాడితే సరిపోతుంది."

**-నరేంద్ర మోదీ**

జాతీయ వ్యవసాయ మార్కెట్

ఇంతకు ముందు పారిశ్రామిక ఉత్పత్తులను దేశంలో ఎక్కడైనా అమ్మడానికి అవకాశం ఉన్నందువల్ల పోటీ వల్ల ఎక్కువ ధర పలికేది కాని తమకు ఆ అవకాశం లేదు అని రైతులు ఫిర్యాదు చేసే వారు. అందువల్ల రైతుల ఉత్పత్తులు దేశమంతటా విక్రయించే అవకాశం ఎందుకు ఇవ్వరు అని అడిగే వారు. ఈ ఫిర్యాదులు లేకుండా చేయడం కోసం ప్రభుత్వం జాతీయ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా అన్ని పంటల కోసం ఒక పోర్టల్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను ఆన్ లైన్ లో

చూపించగలుగుతారు. వ్యాపారులు ధర చెప్పగలుగుతారు. అందువల్ల రైతులు విధిలేక తక్కువ ధరకు అమ్ముకునే దురవస్థ ఉండదు. పోటీ వల్ల రైతులకు సరైన ధర అందుతుంది.

విజయాలు

వచ్చే రెండేళ్లలో దేశంలోని 588 మార్కెట్ల మధ్య అనుసంధానం పూర్తి అవుతుంది.

"జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఇ-నాం) వల్ల రైతులకు మేలు కలగడంతో పాటు దీనితో అనుసంధానమైన వారికే కాక వినియోగదారులకు కూడా ప్రయోజనం కలుగుతుంది. ఇది వ్యవసాయ రంగంలో కీలక మలుపు. దీని వల్ల దాపరికం లేని తత్వం పెరుగుతుంది. రైతులకు ప్రయోజనం కలుగుతుంది. తమ ఉత్పత్తికి సరైన ధర ఎక్కడ దొరుకుతుందో తెలుసుకునే అవకాశం రైతులకు ఉంటుంది."

**-నరేంద్ర మోదీ**

పప్పులు, నూనె గింజల కనీస మద్దతు ధర పెంపు

పేదలకు మాంసకృత్తులు అందేది పప్పుల ద్వారానే. మాంసకృత్తులు అందడానికి శాకాహారులకు పప్పులు ఒక్కటే ఆధారం. దేశంలో వినియోగించే, ఉత్పత్తి అయ్యే పప్పు దినుసుల మధ్య తేడా చాలా ఎక్కువ. పప్పులు, నూనె గింజల ఉత్పత్తి పెంచడానికి రైతులకు ప్రోత్సహకాలు ఇవ్వవలసిన అవసరం బాగా ఉండేది. అందువల్ల పప్పులు, నూనె గింజల కనీస మద్దతు ధర పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెంచిన ఈ ధరలు 2016 అక్టోబర్ 10 నుంచి అందజేయడం మొదలైంది.

విజయాలు

1. 2016 అక్టోబర్ 10 నుంచి కొత్త ధరలు అమలు అవుతాయి.
2. పెంచిన ధరల ప్రకారం క్వింటాలు కందిపప్పు 5225 రూపాయలు, మినప పప్పు ధర 5000 రూపాయలుగా నిర్ణయించారు.

"మీ దగ్గర అయిదెకరాల భూమి ఉంటే నాలుగు ఎకరాల్లో సాంప్రదాయికంగా పండిస్తున్న పంటలు పండించుకోండి కాని కనీసం ఒక ఎకరంలో పప్పులు పండించండి. అని రైతులకు నా విజ్ఞప్తి "

**-నరేంద్ర మోదీ**

ఈశాన్య రాష్ట్రాలలో వ్యవసాయానికి ప్రోత్సాహం

ఈశాన్య రాష్ట్రాలు జీవనోపాధికి వ్యవసాయానికి చాలా అనువైనవి. అందువల్ల ఈశాన్య రాష్ట్రాల ఉత్పత్తులను బ్రాండ్ గా తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2016 జనవరి నుంచి ఈ పథకం ప్రారంభమైంది. 2015-16 నుంచి 2017-18 దాకా ఈ పథకం కోసం 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నరు.

విజయాలు

2015-16 లో 8 ఈశాన్య రాష్ట్రాలకు 112 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించారు.

"దేశమంతటా అభివృద్ధి సాధించడం మా ప్రభుత్వ ప్రాధాన్యత. ఎందుకంటే దీని వల్ల సర్వతోముఖ అభివృద్ధి సాధ్యం అవుతుంది."

**-నరేంద్ర మోదీ**

కిసాన్ చానల్

అన్ని వర్గాల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని దూరదర్శన్ వివిధ చానళ్లను నిర్వహిస్తోంది. కాని దూరదర్శన్ లో రైతులకు సంబంధించిన కొన్ని కార్యక్రమాలు మాత్రమే ప్రసారం అవుతాయి. ఈ ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా ఒక చానల్ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ చానల్ ద్వారా రైతులకు కొత్త సాంకేతికత గురించి సమాచారం, వ్యవసాయ విజ్ఞానం, వాతావరణ సూచన, సలహాలు అందజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల గురించి కూడా సమాచారం అందజేస్తారు.

విజయాలు

2015 మే 26 నుంచి ఈ చానల్ ప్రారంభమైంది.

"ఇది రైతులకు సువర్ణావకాశం. ఎందుకంటే ఈ చానల్ కొత్త పరిశోధన ఫలితాలు, సాంకేతిక అంశాలు నేరుగా పొలాల దాకా అందజేయడంలో తోడ్పడుతుంది."

**-నరేంద్ర మోదీ**

వ్యవసాయంలో నైపుణ్యాభివృద్ధి

ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం ద్వారా వ్యవసాయ, రైతుల సంక్షేమం కోసం రైతు సోదరులకు, గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు, యువకులైన లఘు పారిశ్రామికులకు శిక్షణ, నైపుణ్యం కల్పించడానికి కృషి జరుగుతోంది. భారత నైపుణ్యాభివృద్ధి పరిషత్తు ద్వారా అనేక క్షేత్రాలలో నైపుణ్యాభివృద్ధికి శిక్షణ ఇస్తున్నారు.

విజయాలు

1. వ్యవసాయం, జీవనోపాధికి సేద్యం, పట్టు పరిశ్రమ, పట్టు పురుగుల పెంపకం
2. పరిశ్రమలు, ట్రాక్టర్ నడపడం, నీటి పారుదల, హరిత గృహం, సౌర పంపులు
3. ఆహార పదార్థాల శుద్ధి - విత్తనాలు, ప్యాక్ హవుజ్, శీతలగిడ్డంగులు
4. పశుపాలన/పాడి ఉత్పత్తులు - పశువుల ఆరోగ్య రంగాలలో పరిక్షలు

"నైపుణ్యాభివృద్ధి లక్ష్యం కేవలం జేబులు నింపడం కాదు. అది పేదలకు ఆత్మ విశ్వాసం అన్న భావన కల్పించడం. నైపుణ్యాభివృద్ధి నాణ్యత పెంచడంపై కూడా దృష్టి పెంచాలి. మనం వ్యవస్థాపకతపై కూడా శ్రద్ధ కనబర్చాలి."

**-నరేంద్ర మోదీ**

శీతల గిడ్డంగుల పథకం

దేశంలో పళ్లు, కూరగాయల పెంపకం విస్తారంగానే సాగుతుంది. కాని శీతల గిడ్డంగుల సదుపాయం లేనందువల్ల వీటిలో చాలా వరకు పాడైపోతూ ఉంటాయి. దీనివల్ల వినియోగదార్లు వీటిని ఎక్కువ ధరకు

కొనాల్సి వస్తుంది. రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం కలిగించడం కోసం ప్రభుత్వం శీతల గిడ్డంగులు నిర్మించాలని నిర్ణయించింది. ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి వరప్రసాదం అవుతుంది.

విజయాలు

గత రెండేళ్ల కాలంలో 441 పథకాలకు మంజూరీ ఇవ్వడం జరిగింది.

"తమ ఉత్పత్తులను నిలవ చేసుకోవడానికి రైతులకు గిడ్డంగులు లేవు. శీతల గిడ్డంగులు లేవు. మౌలిక సదుపాయాలు లేవు. అందువల్ల రైతులు ఎంత కష్టపడ్డా ఆర్థికంగా సంపన్నులు కాలేరు."

**-నరేంద్ర మోదీ**

రైతుల సదుపాయం కోసం మొబైల్ ఆప్ -

సులభంగా సకల ఆధునిక పరిజ్ఞానం రైతులకు అందుబాటులో

ఈ ఆప్ ద్వారా సేద్యానికి సంబంధించిన పరిజ్ఞానం రైతుల చేతిలో ఉంటుంది. రైతులకు పరిజ్ఞానం ఎంత ఎక్కువ ఉంటే తమ ప్రయోజనం కోసం అన్ని నిర్ణయాలు తీసుకోగలుగుతారు. 'పూస కృషి ' మొబైల్ ఆప్ ద్వారా రైతులు మేలైన రకాలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకోగలుగుతారు. 'అగ్రి మార్కెట్' మొబైల్ ఆప్ ద్వారా మార్కెట్లో ఉత్పత్తుల ధరల గురించి, 'పంటల బీమా' గురించి సమాచారం తెలుసుకోగలుగుతారు.

విజయాలు

1. 'కిసాన్ సువిధ' మొబైల్ ఆప్ ను ప్రధానమంత్రి 2016 మార్చి 19న ప్రారంభించారు. దీనివల్ల రైతులు వాతావరణ పరిస్థితులు, ధరలు, విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమిసం హారక మందులు మొదలైన వాటి గురించి సమాచారం తెలుసుకోగలుగుతారు.
2. 2573 మంది రైతులు కిసాన్ సువిధ మొబైల్ ఆప్ డౌన్ లోడ్ చేసుకున్నారు.

"ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్కెట్ల సమాచారం రైతులకు అందుబాటులో ఉండే డిజిటల్ భారత్ నా కల."

**-నరేంద్ర మోదీ**

జాతీయ గోకుల మిషన్

దేశవాళీ పశు సంతతిని పెంపొందింప చేసే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించారు. గో సంతతిని పెంపొందింప చేయడం, పాడి పరిశ్రమాభివృద్ధి కోసం దీన్ని రూపొందించారు. స్వదేశీ పశు సంతతి జన్యు సం రక్షణ, పాల ఉత్పత్తి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలు.

విజయాలు

1. కేవలం ఏడాదిన్నర కాలంలో 27 రాష్ట్రాలలో 29 పథకాలకు అనుమతి. పాల ఉత్పత్తి 550 మిలియన్ టన్నులు అయింది.
2. పశు చికిత్స విశ్వవిద్యాలయాల సంఖ్య 36 నుంచి 46 కు పెరిగింది.

3. దేశంలో మొట్ట మొదటి సారి స్వజాతి పశు సంతతిని పెంపొందింప చేయడానికి 14 గోకుల గ్రామాలు నెలకొల్పుతారు.

"మన దేశంలోని పశువులకు మంచి ఆహారం దొరికితే మనకు మంచి పాలు దొరుకుతాయి. మనకు మంచి పాలు దొరికితే మన యువత శక్తిమంతంగా ఉంటుంది."

**-నరేంద్ర మోదీ**

యువత ఉపాధి కోసం

"మన యువతే మన మహత్తర సంపద. మన యువత, వారి నైపుణ్యం మనలను ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది. కేవలం యువత అభివృద్ధి వల్ల ప్రయోజనం లేదు. యువత నేతృత్వంలో దేశం అభివృద్ధి చెందవలసిన సమయం ఆసన్నమైంది."

**-నరేంద్ర మోదీ**

ముద్రా యోజన

చిన్న చిన్న వ్యాపారాల పని మొదలు పెట్టడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ముద్రా యోజన సఫలం అయింది. ఈ పథకం ప్రకారం చిన్న పరిశ్రమల వారికి హామీ లేకుండా రుణం దొరుకుతోంది. ఈ పథకంలో మూడు స్థాయిలు ఉంటాయి. అవి శిశు, కిశోర్, తరుణ్. శిశు శ్రేణి కింద 50 వేలు, కిశోర్ కింద 5 లక్షలు, తరుణ్ కింద 50 లక్షల వరకు రుణం ఇవ్వడానికి వీలు అవుతుంది.

విజయాలు

3 కోట్ల 48 లక్షల కన్నా ఎక్కువ వ్యాపారాలకు 1,37,449 కోట్ల రూపాయాలకన్నా ఎక్కువ రుణాలు ఇవ్వడం జరిగింది.

"నా ఆర్థిక ఎజెండా కేంద్ర బిందువు పేద వారే. పేదరికాన్ని ఓడించాలన్న కోరిక పేదలకు కలిగించాలన్న దృఢమైన కోరిక కలిగించాలి."

**-నరేంద్ర మోదీ**

ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి యోజన

మన దేశ జనాభాలో 65 శాతం యువతే అని ప్రధానమంత్రి గర్వంగా చెప్తుంటారు. వివిధ రంగాలలో యువత నైపుణ్యం సంపాదించాడానికి శిక్షణ ఇప్పిస్తే వారు దేశంలోనూ, విదేశాలలోనూ ఉపాధి సంపాదించగలుగుతారు. ఈ నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికే ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం ప్రారంభించారు. ఈ పథకం ద్వారా యువత స్వయం ఉపాధి కల్పించుకుని తమ జీవితంలో అభ్యున్నతి సాధించగలుగుతారు.

విజయాలు

2016 జులై 23 వరకు 19 లక్షల 73 వేల 811 దరఖాస్తులు అందాయి. ఒక లక్ష 97 వేల 265 మందికి శిక్షణ ఇప్పించారు. 19 లక్షల 91 వేల 850 ప్రమాణ పత్రాలు జారీ చేశారు.

"నైపుణ్యాభివృద్ధి అంటే మెరుగైన భారత నిర్మాణం."

**-నరేంద్ర మోదీ**

ఉడాన్

(జమ్మూ-కశ్మీర్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే శిక్షణ)

ఈ పథకం ప్రధానంగా జమ్మూ-కశ్మీర్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి అనువైన శిక్షణ ఇప్పించడానికి ఉద్దేశించింది. జమ్మూ-కశ్మీర్ యువతను మిగతా రాష్ట్రాలలోని ప్రధాన జనజీవన స్రవంతిలో కలిసేట్టు చేయడమే దీని లక్ష్యం. ఈ పథకం కింద శిక్షణ పొందిన జమ్మూ-కశ్మీర్ లోని యువతరం ఉపాధి సంపాదించడానికి మెరుగైన అవకాశాలు ఏర్పడతాయి.

విజయాలు

1. 19,000 మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది.
2. 15,000 కన్నా ఎక్కువమంది శిక్షణలో భాగస్వాములయ్యారు.
3. జమ్మూ-కశ్మీర్ లోని అన్ని జిల్లాల్లో 67 పెద్ద ప్రయత్నాలు జరిగాయి.

"భారత్ లో 80 కోట్ల మంది యువతరానికి చెందిన వారే. వీరందరూ 35 ఏళ్ల లోపు వయసున్న వారే. ప్రతి యువకుడి కల దేశాభివృద్ధికి ఉపకరించే కలే."

**-నరేంద్ర మోదీ**

స్టార్ట్ అప్ ఇండియా

నైపుణ్యాభివృద్ధి పథకం యువతకు ఉపాధి చేపట్టడానికి అర్హులనుగా చేస్తే స్టార్ట్ అప్ ఇండియా పథకం వారి ఉపాధి ప్రారంభించడానికి ఉపకరిస్తుంది. స్టార్ట్ అప్ లకు ప్రభుత్వం గుర్తింపు కూడా ఇచ్చింది. వీటిని ప్రారంభించే ప్రక్రియలను సరళతరం చేశారు. వీటికి మద్దతు ఇవ్వడానికి రుణాలు అందజేసే వ్యవస్థ కూడా ఏర్పాటు చేశారు. ఈ పథకాన్ని వినియోగించుకుని అనేక మంది యువతీ యువకులు తమ స్టార్ట్ అప్ లు ప్రారంభిస్తున్నారు.

విజయాలు

1. 180 స్టార్ట్ అప్ ప్రతిపాదనలకు అనుమతి మంజూరు చేశారు.
2. స్టార్ట్ అప్ ల కోసం పది కోట్ల రూపాయల నిధి ఏర్పాటు చేశారు.

"నేను స్టార్ట్ అప్ సాంకేతికత, వినూత్నతను దేశం లో మార్పు తీసుకు రావడానికి ప్రధానమైన సాధనంగా భావిస్తున్నాను."

**-నరేంద్ర మోదీ**

దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ నైపుణ్య పథకం

సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలోని యువతరం వ్యవసాయ రంగ కార్యకలాపాలలో నేర్పు కలిగిన వారై ఉంటారు. వ్యవసాయం మాత్రమే కాకుండా ఇతర రంగాలలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకుని ఉపాధి సంపాదించుకోవడానికి అనువుగా ఈ పథకం ప్రారంభించారు.

విజయాలు

1. 1100 కేంద్రాలలో 724 శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.
2. 2016 ఏప్రిల్ వరకు 3 లక్షల 56 వేల యువకులకు శిక్షణ, 1 లక్ష 88 వేల మందికి ఉద్యోగం ఇవ్వడం జరిగింది.

"భారత్ లోని యువతరానికి తమ చెమటతో దేశాన్ని మార్చే సత్తా ఉంది. వారికి ఇప్పుడు అవకాశాలు కావాలి."

**-నరేంద్ర మోదీ**

మహిళల కోసం

"మా పరిపాలనలోని అనేక ప్రయత్నాలు, చర్యలు దేశాభివృద్ధి యాత్రలో మహిళా శక్తిని సమానంగా వినియోగించుకోవడానికి, వారిని పురుషులతో సమానంగా భావించడానికి ఉపయుక్తమైనవి.

**-నరేంద్ర మోదీ**

బేటీ బచావో బేటీ పఢావో

అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల సంఖ్య తగ్గడం మన దేశంలో ఆందోళన కలిగించే అంశం. అందుకే ప్రధాన మంత్రి బేటీ బచావో బేటీ పఢావో ను ఒక ఉద్యమ రూపంలో కొనసాగిస్తున్నారు. దీని వల్ల ఆడపిల్లల విషయంలో ప్రజల అభిప్రాయంలో మార్పు వస్తుంది. జనాభాలో కొడుకులు, కూతుర్ల దామాషాలో తేదా అంతమవుతుంది. గర్భంలోనే అంతరించి పోతున్న ఆడపిల్లలకు జన్మించే అవకాశం కలుగుతుంది. వీరు చదువు నేర్చుకుని తమ జీవితాన్ని తామే నిలబెట్టుకోగలుగుతారు.

విజయాలు

12వ పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఈ పథకం కింద ఇంతవరకు దాదాపు 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది.

"కొడుకు కూతురు ఒకటే అన్నది మన మంత్రం కావాలి."

**-నరేంద్ర మోదీ**

సుకన్య సమృద్ధి పథకం

బాలికల అభివృద్ధి కోసం ఎక్కువ వడ్డీ వచ్చే విధంగా వారి తల్లిదండ్రులు లేదా సం రక్షకులు 10 ఏళ్ల దాకా ఖాతాలు తెరవవచ్చు. ఇందులో కనీసం వెయ్యి రూపాయలు అత్యధికంగా లక్షా 50 వేల రూపాయలు ఉంచవచ్చు. బాలికలకు 14 ఏళ్లు వచ్చే దాకా డబ్బు జమ చేయవచ్చు. దీని మీద పన్ను ఉండదు.

విజయాలు

1. మొత్తం 91 లక్షల కన్నా ఎక్కువ ఖాతాలు ప్రారంభమైనాయి.

2. మొత్తం 6510 కోట్ల రూపాయలు జమ

"కన్యల అభివృద్ధి సాధ్యమైతేనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుంది."

**-నరేంద్ర మోదీ**

మహిళలకు పోలీసు సిబ్బందిలో 33 శాతం రిజర్వేషన్లు

మహిళల భద్రత ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రధానమైంది. మహిళలను సాధికారికులను చేయడం కోసం పోలీసు శాఖలో వారికి 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మహత్తరమైన నిర్ణయం తీసుకున్నాం. దీనివల్ల పోలీసు విభాగంలో మహిళల ప్రాతినిధ్యం పెరగడంతో పాటు సాధారణ మహిళలకు తాము పోలీసు సిబ్బందిలో చేరగలమన్న ఆత్మ విశ్వాసం కలుగుతుంది. పోలీసు స్టేషన్ కు వెళ్లడానికి వారిలో ఉన్న సందేహం తొలగి పోతుంది. ఢిల్లీతో సహా, అన్ని కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ కానిస్టేబుల్ స్థాయి నుంచి సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి దాకా (ఎస్.సి., ఎస్.టి., బి.సి.) రిజర్వేషన్లు కూడా కల్పించడం జరిగింది.

విజయాలు

రాష్ట్రాలలో/కేంద్ర పాలిత ప్రాంతాలలో ఇప్పటి నుంచే వివిధ స్థాయిలలో పోలీసు శాఖలో మహిళలకు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.

"మాతృ శక్తే మనకు గౌరవం. దేశాభివృద్ధిలో మహిళల సాధికారికతకు చాలా ప్రాధాన్యం ఉంది."

**-నరేంద్ర మోదీ**

మహిళ ఇ-హాట్

స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసి మహిళలు రకరకాల వస్తువులు తయారు చేస్తారు. అనేక రకాల ఉత్పత్తులు తయారవుతాయి. కాని వాటిని అమ్మడానికి వారికి అవకాశం ఉండదు. ఈ లోటు భర్తీ చేయడానికే "మహిళ ఇ-హాట్" పేరుతో ఒక విశిష్టమైన పథకం ఏర్పాటు చేయడం జరిగింది. తమ ఉత్పత్తులను మార్కెట్ కు తీసుకెళ్లడం సాధ్యం కాని మహిళలందరి కోసం ఈ పథకం వరప్రసాదం అవుతుంది.

విజయాలు

లక్షా పాతిక వేల మంది మహిళలకు, 10 వేల కోట్ల స్వయం సహాయక బృందాలకు ఈ పథకంలో భాగస్వామ్యం ఉంది.

"మన దేశంలో మహిళల వేపు చూడండి. ఒకే సారి అనేక పనులు చేయడంలో మహిళలకు సాటి ఎవరూ లేరు. దీన్ని బట్టి చూస్తే వారికి ఎంత సామర్థ్యం ఉందో, ఎంత శక్తి ఉందో అర్థం అవుతుంది. ఈ శక్తిని గౌరవించడం మనకు తెలుసా? ఈ సామర్థ్యాన్ని గుర్తిస్తామా?"

**-నరేంద్ర మోదీ**

విశిష్ట వర్గాల సంక్షేమం కోసం

ఒకే ర్యాంకు ఒకే పింఛన్ పథకం

అనేక సంవత్సరాల నుంచి సైనికులు ఒకే ర్యాంకుకు ఒకే పింఛన్ ఉండాలని కోరుతున్నారు. అనేక ప్రభుత్వాలు దీని గురించి ప్రకటనలు చేశాయి కాని సంతోషకరమైన పరిష్కారం మాత్రం కుదరలేదు. అనేక జటిల సమస్యలను పరిష్కరించే క్రమంలో ఈ పథకం ప్రారంభించింది. నాలుగు దశాబ్దాల నుంచి పరిష్కారం కాని ఈ విషయంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి అయిదేళ్లకు ఒక సారి పింఛన్ పునర్నిర్ధారిస్తారు.

విజయాలు

ఈ పథకం వల్ల దాదాపు 24 లక్షల మంది మాజీ సైనికులకు 6 లక్షల మంది సైనికుల భార్యలకు ప్రయోజనం కలిగింది.

వన్ బంధు కళ్యాణ్ యోజన

గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి బ్లాకుకు 10 కోట్ల రూపాయల సహాయం అందజేస్తుంది. ఆదివాసుల వెనుకబాటుతనాన్ని దూరం చేయడానికి మౌలిక సదుపాయాలు కల్పించడంపై శ్రద్ధ, ఆదివాసుల కోసం కేంద్రం, రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలను కలిపి వేయడం జరుగుతుంది.

విజయాలు

2014-15 లో పైలెట్ పథకం ప్రారంభించిన తర్వాత ఈ పథకం అమలు ప్రారంభమైంది.

స్టాండ్ అప్ ఇండియా

ఈ పథకం ప్రధానంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి సంబంధించింది. అంటే వచ్చే అయిదేళ్లలో వీరు తమ కాళ్ల మీద తాము నిలబడాలి. ఈ పథకంలో భాగంగా వ్యవసాయేతర భూముల్లో పరిశ్రమలు నెలకొల్పడానికి 10 లక్షల నుంచి ఒక కోటి రూపాయల దాకా రుణం ఇవ్వడానికి ఏర్పాటు చేశారు. వచ్చే అయిదేళ్ల పాటు రుణాలు ఇవ్వడానికి 5 కోట్ల రూపాయల రుణ గ్యారంటీ నిధి ఏర్పాటు చేయడం జరిగింది.

విజయాలు

1. ఈ పథకం కోసం 2016-17 బడ్జెట్ లో 500 కోట్ల రూపాయలు కేటాయించారు.
2. ఈ పథకం ద్వారా 2 లక్షల 50 వేల పరిశ్రామికులకు ప్రయోజనం కలిగింది.

నయీ మంజిల్

అల్పసంఖ్యాక వర్గాల జీవితం మెరుగు పరచడానికి వారికి విద్య గరపడంతో సంబంధం ఉన్న పథకం ఇది. అల్పసంఖ్యాక వర్గాల వెనుకబడిన యువత బడిలో చేరడానికి శిక్షణ. మదర్సాలలో చదువుకునే వారిని ప్రధాన జన జీవన సంస్కృతిలోకి తీసుకు రావడం. మార్కెట్ కు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం. పాఠశాల విద్య పూర్తి చేయలేని అల్పసంఖ్యాక వర్గాల వారికి 8వ తరగతి పదవ తరగతిదాకా మామూలు విద్యగరపడం. స్థిరమైన ఉపాధికి సహాయపడడం.

విజయాలు

1. అల్పసంఖ్యాక వర్గాల బాలికలకోసం 30 శాతం సీట్లు రిజర్వు చేయడం.

2. ఈ పథకం కోసం 650 కోట్ల రూపాయలు మంజూరు

ఉస్తాద్

వారసత్వంగా ఉండే కళలు, శిల్పకళతో ముడిపడ్డ అంశాలను ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యం. కళలు, వృత్తులతో ముడివడిన అల్పసంఖ్యాక వర్గాల వారి సామర్థ్యాన్ని పెంచడం దీని ప్రధాన ఉద్దేశం. ఇది ఈ కళాకారులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించడానికి ఉపయోగపడుతుంది. నిపుణులైన వృత్తుల వారికి పెద్ద కంపెనీలతో పోటీ పడే సామర్థ్యం కలిగించడం.

విజయాలు

అల్పసంఖ్యాక బాలికలు/మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్

అటల్ ఇన్నొవేషన్ మిషన్

ఇది శిక్షణ ఇచ్చేవారు, పరిశ్రమలు నెలకొల్పే వారు, పరిశోధన చేసే వారిని ఒక చోట చేరుస్తుంది. వీరికి నూతన ఆవిష్కరణల గురించి తెలియజేస్తుంది. దీనిలో భాగంగా ప్రయోగశాలల ఏర్పాటు. పాఠశాలల ప్రయోగశాలలకు ఆరంభంలో 10 లక్షల రూపాయల మద్దతు సమకూర్చడం

విజయాలు

2016-17 లో 100 అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసే లక్ష్యంతో 10 కోట్ల రూపాయలు కేటాయింపు.

సుగమ్య భారత్ అభియాన్

శారీరక వైకల్యాలు ఉన్న దివ్యాంగులకు అన్ని చోట్లకు వచ్చి పోవడం సులభం కాదు. కాని వచ్చి పోయే మార్గాన్ని సుగమం చేసి వారి ఇబ్బందులను దూరం చేయవచ్చు. ప్రభుత్వం ప్రాథమికంగా ఈ ఇబ్బందిని తొలగించడానికి సుగమ్య భారత్ అభియాన్ ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా ఆధునిక సాంకేతికత ఉపయోగిస్తూ వాతావారణాన్ని అనుకూలంగా మలచడం, ప్రయాణ సాధనాలను అనుకూలంగా మలచడం ఈ పథకం ఉద్దేశం. 198 కోట్ల రూపాయల వ్యయంతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

విజయాలు

1. పది లక్షల మంది దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు దొరికాయి.

2. 2018 జులై కల్లా ఢిల్లీ, రాష్ట్రాల రాజధానుల్లో ఉన్న భవనాలలో కనీసం 50 శాతం దివ్యాంగులకు అనుకూలంగా మలచడం జరుగుతుంది.

3. 2018 మార్చి నాటికి కనీసం 10 శాతం ప్రభుత్వ రవాణా సదుపాయాలను దివ్యాంగులకు అనుకూలంగా మలచడం జరుగుతుంది.

కార్మికులకు విశిష్ట గుర్తింపు కార్డులు
(యు ఏ ఎన్)
కార్మికులకు సార్వత్రిక అకౌంట్ నెంబర్ లభించిన తర్వాత వారు ఉద్యోగం మారిన తర్వాత పాత ఖాతాలను మూసేసి కొత్త ఖాతాలను తెరవాల్సిన ఇబ్బంది ఉండదు. ఉద్యోగం మారిన తర్వాత తమ సార్వత్రిక అకౌంట్ నెంబర్ ను కొత్త కార్యాలయంలో తెలియజేయాలి. కొత్త కార్యాలయం లేదా సంస్థలో సార్వత్రిక అకౌంట్ నెంబర్ పని చేస్తుంది.
విజయాలు
1. కార్మికులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సార్వత్రిక ఖాతా సంఖ్య పోర్టల్ ప్రారంభించడం జరిగింది.
2. ఇప్పటి వరకు 6 కోట్ల 77 లక్షల కార్డులు జారీ చేయడం జరిగింది.

స్వావలంబన
పేదలు, దివ్యాంగులకోసం చౌక, విశ్వసనీయమైన ఆరోగ్య బీమా పథకం అమలు చేయడం జరిగింది. ఈ పథకం కింద ప్రతి ఏటా 2 లక్షల రూపాయల మొత్తం బీమా అందించడానికి ఏర్పాట్లు జరిగాయి. 65 ఏళ్ల లోపు ఉండి కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయల కన్నా తక్కువ ఉన్న దివ్యాంగులను ఈ పథకంలో చేర్చడం జరిగింది.
విజయాలు
1. ముందే వైద్య పరిక్షలు అవసరం లేదు.
2. ఏడాదికి 357 రూపాయాల ప్రీమియం చెల్లించాలి.

విద్య కోసం

ప్రధానమంత్రి శిక్షా లక్ష్మీ పోర్టల్
విద్యాభ్యాసానికి సులభంగా రుణం
ప్రస్తుత ప్రభుత్వం విద్యాభ్యాసం చేసే విద్యార్థుల కోసం సులభంగా బ్యాంకుల నుంచి రుణం పొందే ఏర్పాటు చేసింది. విద్యాలక్ష్మీ పోర్టల్ ఏకగవాక్ష వ్యవస్థ. దీని ద్వారా ప్రభుత్వ ఉపకార వేతనాలు, బ్యాంకులు చదువుకోవడానికి ఇచ్చే రుణాలకు సంబంధించిన సమాచారం ఒకే చోట అందుతుంది. ఈ పోర్టల్ ద్వారానే దరఖాస్తు కూడా చేసుకోవచ్చు.

విజయాలు

ఈ పథకంలో 39 బ్యాంకులు ఉన్నాయి. 11 కోట్ల రుణ పథకాలు అమలులో ఉన్నాయి.

జ్ఞానం

ఉన్నత విద్యా సంస్థలలో విద్యను మెరుగు పరచడానికి ఈ పథకం ప్రారంభించారు. ఐ.ఐ.టి., ఐ.ఐ.ఎం., కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, బెంగళూరులోని ఐ.ఐ.ఎస్.సి, ఐ.ఐ.ఎస్.ఇ.ఆర్ లు, ఎన్.ఐ.టిలు, ఐ.ఐ.ఐ.టిల నుంచి ఈ పథకం ప్రారంభించారు. ఈ సంస్థలలో విద్యా ప్రమాణాలు పెంచడానికి శిక్షణ ఇచ్చే విదేశీయుల భాగస్వామ్యం కూడా ఉంటుంది. దీనివల్ల విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యం పెరుగుతుంది.

విజయాలు

ఐ.ఐ.టి. గాంధీనగర్, ఐ.ఐ.టి. ఖరగ్ పూర్ లో ఈ కోర్సులు ప్రారంభం అయినాయి. విభిన్న సంస్థలలో 38 మంది విదేశీయులు బోధిస్తున్నారు.

జాతీయ ఉపకార వేతనాల పోర్టల్

ఒకే చోట ఉపకారవేతనాల సమాచారం అందించడానికి, దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కలిగించడానికి ఈ పోర్టల్ ప్రారంభించారు. దాపకరికం లేని పద్ధతిలో ఈ పోర్టల్ బాగా ఉపయోగపడుతోంది.

విజయాలు

1. 16 మంత్రిత్వ శాఖలకు సంభందించిన 77 ఉపకారవేతనాలు దీని పరిధిలోకి వచ్చాయి.
2. 16 లక్షల 17 వేల సంస్థలు ఉపకార వేతనాలు అందిస్తున్నాయి.

నేషనల్ కెరీర్ సర్వీస్

యువకులకు ఉపాధి అవకాశాలు అన్వేషించడం కూడా చాలా కష్టమైన పనే. ముఖ్యంగా డబ్బు లేని వర్గాల యువకులకు ఇది మరింత కష్టం. ఈ అవసరాన్ని గుర్తించి నేషనల్ కెరీర్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పొరర్టల్ లోకి వెళ్లి ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలలో అందుబాటులో ఉన్న అవకాశాలు ఒకే పోర్టల్ లో అన్వేషించవచ్చు.

విజయాలు

1. 100 ఆదర్శ కెరీర్ కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి.
2. 416 రకాల ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

పండిత మదన్ మోహన్ మాలవ్యా జాతీయ శిక్షకుల, శిక్షణ మిషన్

శిక్షణ ఇచ్చే వారిని పరిక్షించడం, శిక్షణ ఇచ్చే వారికి విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల పని సంస్కృతి మెరుగు పరచడం, వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందింప చేసే, శిక్షణా వ్యవస్థ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులలో శిక్షణ మీద ఆకర్షణ కలిగంచే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించారు.

విజయాలు

12వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ పథకం కోసం 900 కోట్ల పెట్టుబడి పెట్టారు.

ఆరోగ్యం కోసం

మిషన్ ఇంద్రధనుస్సు

ఇది భారత ప్రభుత్వం మాతా శిశువుల సం రక్షణ కోసం చేపట్టిన ఈ పథకం ప్రపంచంలోనే పెద్దది. టీకాలు వేయించుకోని పిల్లలకు, గర్భవతులకు ఉచితంగా టీకాలు వేయిస్తారు. ఇవి ప్రాణాంతకమైన క్షయ, పోలియో, హెపటైటిస్, డిప్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు వంటి వ్యాధుల నుంచి కాపాడతాయి.

విజయాలు

ఈ పథకం కింద 75 లక్షల కన్నా ఎక్కువ మందికి, 42 లక్షల గర్భవతులకు టీకాలు వేయించారు.

ప్రధానమంత్రి ఆరోహ్య రక్షణ పథకం విస్తరణ

ఈ పథకం 2003 లో అటల్ బిహారీ నాయకత్వంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభమైంది. ఈ పథకం కింద 6 కొత్త ఏయింస్ ఆసుపత్రులు, మరో ఆరు ఆసుపత్రులకు ఏయింస్ స్థాయి కల్పించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకాన్ని విస్తరించి 11 కొత్త ఏయింస్ ఆసుపత్రులు స్థాపించాలని నిర్ణయించారు. 13 వైద్య కళాశాలలను మెరుగు పరచడానికి కూడా నిర్ణయం తీసుకున్నారు.

విజయాలు

1. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఏయింస్ తరహా ఆసుపత్రుల ప్రారంభం.
2. అస్సాం, హిమాచల్ ప్రదేశ్, జమ్ము-కశ్మీర్, పంజాబ్, తమిళనాడు, బిహార్ లో కొత్త ఏయింస్ ఏర్పాటు చేసుకునే ఆలోచన ఉంది.

ప్రవాస భారతీయుల కోసం

మదద్ పోర్టల్ ఏర్పాటు

విదేశాలలో ఉన్న భారతీయుల ఫిర్యాదులను పరిష్కరించడానికి ఏకీకృత వ్యవస్థ ఏదీ ఉండేది కాదు. ఈ లోటు భర్తీ చేయడానికి విదేశాంగ మంత్రిత్వశాఖ ద్వారా మదద్ పోర్టల్ ఏర్పాటు చేశారు. ఈ పోర్టల్ లో ప్రవాస

భారతీయులు ఎవరైనా తమ ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చు. పోర్టల్ లోనే ఫిర్యాదులను వర్గీకరించి నేరుగా భారత దౌత్య కార్యాలయాలకు పంపిస్తారు. వాటిని పరిష్కరిస్తారు.

విజయాలు

1. మన రాయబారులందరితో 'మదద్'   పోర్టల్ ను అనుసంధానించారు.
2. విదేశాలలో చదువుకునే విద్యార్థుల రిజిస్ట్రేషన్ సదుపాయం కోసం 'మదద్'   పోర్టల్ ప్రారంభించారు.

22222222222222

ప్రవాసుల నైపుణ్య వికాస పథకం

చమురు ఉత్పత్తి చేసే దేశాలలో పని చేసే కార్మికుల కోసం ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇంతవరకు ఎలాంటి శిక్షణ లేకుండా కార్మికులు ఆ దేశాలకు వెళ్లే వారు. దాని వల్ల వారు అనేక ఇబ్బందులు పడవలసి వచ్చేది. విదేశాంగ మంత్రిత్వ శాఖ నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖతో అవగాహనా పత్రంపై సంతకాలు చేసి ఈ పథకం ప్రారంభించింది. ఈ పథకం నినాదం - 'సురక్షితంగా వెళ్లండి, శిక్షితులై వెళ్లండి.'

విజయాలు

ఈ పథకం కింద 2016 అక్టోబర్ ఒకటి నుంచి శిక్షణ మొదలైంది.

ఇబ్బందుల్లో ఉన్న ప్రవాసీ భారతీయులు సురక్షితంగా వెనక్కు

గత రెండేళ్లకాలంలో ప్రస్తుత ప్రభుత్వానికి ప్రవాస భారతీయులకు సంబంధించి అనేక సవాళ్లు ఎదురైనాయి. కాని ఈ సమస్యలన్నింటినీ ఎదుర్కోవడంలో సఫలమై విదేశాలలో ఇబ్బందుల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కు తీసుకురాగలిగాం. దీని వల్ల తమ గురించి పట్టించుచుకునే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న చైతన్యం ప్రవాస భారతీయుల్లో కలిగింది. దీనితో వారి మనోస్థైర్యం కూడా పెరిగింది.

విజయాలు

1. ఇరాక్ నుంచి 7 వేలకన్న ఎక్కువ మందిని, లిబియా నుంచి 3 వేల మందిని, యెమెన్ నుంచి 4 వేల మందిని, ఉక్రేన్ నుంచి వెయ్యి మందిని వారు ఇబ్బందుల్లో చిక్కుకున్నప్పుడు భారత్ కు తీసుకు రాగలిగాం.
2. ఇటీవలే దక్షిణ సూడాన్ నుంచి 157 మందిని వెనక్కు తీసుకొచ్చాం.

పి.ఐ.ఓ, ఓ.సి.ఐ. కార్డుల సమ్మేళనం

ప్రవాస భారతీయుల కోసం ఈ పథకం వరప్రసాదం అయింది. ఇప్పటి వరకు భారత సంతతికి చెందిన వారికి, ప్రవాస భారతీయులకు వేర్వేరు కార్డులు జారీ చేసే వారు. ఈ రెండు కార్డులవల్ల కలిగే సదుపాయాలు కూడా భిన్నంగా ఉండేవి. కాని ఇప్పుడు ఈ రెండు కార్డులని కలిపేసి విదేశాలలోని భారతీయులు అన్న కార్డులు జారీ చేస్తున్నారు. ఈ కార్డులు తీసుకుంటే జీవితాంతం ప్రవాస భారతీయులకు వీసా దొరుకుతుంది. ఈ కార్డు వల్ల ఇంకా అనేక ప్రయోజనాలున్నాయి.

విజయాలు

ఇప్పటి వరకు ఒక లక్ష 73 వేల 200 కార్డులను సమ్మిళితం చేశారు.

పాస్ పోర్ట్ ప్రక్రియ సరళీకరణ

పాస్ పోర్ట్ రావడంలో జాప్యానికి అతి పెద్ద కారణం పోలీసు దర్యాప్తు ఆలస్యం కావడమే. ఈ ప్రక్రియను సరళతరం చేయడానికి పాస్ పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, పాన్ కార్డు వంటివి, తన మీద ఎలాంటి కేసులూ లేవు అని ప్రమాణ పత్రం దాఖలు చేస్తే పోలీసు దర్యాప్తు నివేదిక కోసం ఎదురుచూడకుండా పాస్ పోర్టు జారీ చేస్తారు. ఆ తర్వాత పోలీసు విచారణ జరుగుతుంది. అంతే కాకుండా దూర ప్రాంతాలలో నివసించే వారికి పాస్ పోర్ట్ జారీ చేయడం కోసం కొత్త పాస్ పోర్టు కేంద్రాలు ఏర్పాటు చేశారు.

విజయాలు

గత రెండేళ్ల కాలంలో విజయవాడలో ఒక ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయంతో పాటు ఇతర చోట్ల 12 కొత్త పాస్ పోర్టు కేంద్రాలు ప్రారంభించారు. ఈశాన్య ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలలోనూ వచ్చే ఆరు నెలల్లో ఈ కేంద్రాలు ప్రారంభమవుతాయి.

మౌలిక సదుపాయాల కోసం

రహదార్ల విస్తరణ

ఏ దేశం అయినా అభ్యున్నతి సాధించాలంటే అక్కడ రోడ్లు, ప్రధానంగా రహదారులు అభివృద్ధి చెంది ఉండడం అత్యంత ఆవశ్యకమైంది. ఇలాంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రస్తుత ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. మునుపటి ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చాలా వేగవంతం చేసింది. ఈ పథకంలో భాగంగా అన్ని రహదార్లను విస్తరించడం, వెడల్పు చేయడం మొదలైంది.

విజయాలు

1. 2016 మే నాటికి 2, 00,000 కోట్ల రూపాయల పనులు కేటాయించడం జరిగింది.
2. రెండేళ్లలో 800 ప్రతిపాదనలను ఆమోదించారు. ఇందులో 18,000 కి.మీ. రోడ్ల నిర్మాణం పూర్తి అయింది.
3. మరో 12,000 కి.మీ. రోడ్ల నిర్మాణం పూర్తి కానున్నది.
4. 2014లో రోజుకు మూడు కి.మీ. రోడ్డు మాత్రమే నిర్మాణం అయ్యేది. ఇప్పుడు ప్రతి రోజూ 20 కి.మీ. రోడ్డు నిర్మిస్తున్నారు.

మేక్ ఇన్ ఇండియా

'రండి మా దేశంలో ఉత్పత్తి చేయండి ' అనేది ప్రధానమంత్రి ఆహ్వానం. దీని వల్ల భారత్ కు విదేశీ పెట్టుబడి సమకూరడమే కాక కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందడంతో పాటు యువకులకు ఉపాధి లభిస్తుంది.

విజయాలు

ఇప్పటి వరకు 55 బిలియన్ అమెరికా డాలర్ల విదేశీ పెట్టుబడులు సమకూరాయి. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ఇది 46 శాతం ఎక్కువ.

డిజిటల్ ఇండియా

డిజిటల్ ఇండియా భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో చాలా ముఖ్యమైంది. దీనివల్ల దేశంలో సమాచార విప్లవం సాధ్యమవుతుంది. ఈ కార్యక్రమంతో భారత్ లోని అన్ని గ్రామాలలో ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. కొత్త పరిశ్రమల వల్ల ప్రయోజనం కలుగుతుంది. దేశ సర్వతోముఖాభివృద్ధిలో ఇది ప్రధాన పాత్ర నిర్వహిస్తుంది.

విజయాలు

1. ఈ కార్యక్రమం కింద 2016 ఏప్రిల్ వరకు గ్రామ పంచాయతీలన్నింటినీ అనుసంధానం చేయడానికి 1 లక్ష 11 వేల కిలోమీటర్ల మేర ఆప్టిక్ ఫైబర్ లైన్ వేయడం జరిగింది.
2. 2016 ఫిబ్రవరి వరకు 82 శాతం మంది సమాచార సాంకేతికతతో అనుసంధానం అయిపోయారు.

శ్యామా ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్

గ్రామాలనుంచి వలసలు అరికట్టడానికి, గ్రామాలకు, నగరాలకు మధ్య అంతరాలు తగ్గించడానికి దానితో పాటే నైపుణ్యం పెంపొందించడానికి ప్రభుత్వం ఒక సమర్థవంతమైన పథకం ప్రారంభించింది.

విజయాలు

ఈ పథకం కింద మూడేళ్లలో 5,100 కోట్ల రూపాయల పెట్టుబడితో 300 రూర్బన్ క్లస్టర్లను పెంపొందింప చేస్తారు. ఈ ఏడాది 100 క్లస్టర్లను పొంపొందింప చేస్తారు.

హృదయ్

వారసత్వ స్థలాల పరిరక్షణ, అభివృద్ధి సాధించడం కోసం ఈ పథకాన్ని రూపొందించారు. అజ్మీర్, అమరావతి, అమృత్సర్, బాదామి, ద్వారక, గయ, కాంచీపురం, మధుర, వారాణసి, వెల్లాంకన్ని, వరంగల్ వంటి 12 నగరాలలో ఈ పథకం అమలు ప్రారంభం అయింది.

విజయాలు

ఈ పథకం కఓసం 500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఈ నగరాలలో మంచి నీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, పారిశుధ్య వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, ఫుట్ పాత్ ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పర్యటనకు సదుపాయాలు, విద్యుత్తు మొదలైన వ్యవస్థలను మెరుగుపరుస్తారు.

సుపరిపాలన కోసం

3వ శ్రేణి వరకు ఉద్యోగులను నియమించడానికి ఇంటర్ వ్యూలకు స్వస్తి

సుపరిపాలనకు మొదటి అడుగు అవినీతిని అంతమొందించడమే. ప్రభుత్వ ఉద్యోగులను నియమించడంలో ఇంటర్ వ్యూలలో భారీ అవినీతి జరిగేది. అందుకని ప్రస్తుత ప్రభుత్వం 3వ శ్రేణి ఉద్యోగాల వరకు ఇంటర్ వ్యూ విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. కేవలం విద్యార్హతల ఆధారంగా ఉద్యోగులను నియమిస్తారు. దీని వల్ల ఈ ఉద్యోగాల నియామకంలో అవినీతి పూర్తిగా అంతం అవుతుంది.

విజయాలు

1. ఈ విధానాన్ని 16 రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి.
2. ఈ విధానం 2016 జనవరి 1 నుంచి అమలులో ఉంది.
3. ఈ విషయంలో సిబ్బంది నియామక సంఘానికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.

జీవిత ప్రమాణ పత్రం

ప్రభుత్వం నుంచి పింఛన్ తీసుకునే వారు ప్రతి ఏడాది జీవిత ప్రమాణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. దీని వల్ల వృద్ధులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. ఈ ప్రక్రియను సులభతరం చేసి డిజిటల్ ప్రమాణ పత్రాన్ని ఆమోదిస్తున్నారు. అందువల్ల పింఛన్ తీసుకునే వారు స్వయంగా హాజరు కావాల్సిన అవసరం లేదు.

విజయాలు

ఈ పథకం కింద ఇంతవరకు 16 లక్షల 19 వేల పింఛన్ దార్లు నమోదు చేయించుకున్నారు.

ప్రమాణ పత్రాలను స్వయం ధృవీకరణకు ఆమోదం

ఏ పనికైనా ప్రమాణ పత్రం దాఖలు చేయవలసి వస్తే ప్రభుత్వాధికారి లేదా నిర్ధారిత వ్యక్తి ధృవీకరించడం తప్పని సరిగా ఉండేది. ఈ ప్రక్రియను అత్యంత సులభతరం చేయడం కోసం అభ్యర్థులు స్వయంగా ధృవీకరణ పత్రం దాఖలు చేసి అభ్యర్థన పత్రం అందజేయవచ్చు. దీనితో దరఖాస్తు చేయడం చాలా సులభం అయింది.

విజయాలు

అన్ని ప్రభుత్వ విభాగాలకు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశారు.

సోషల్ మీడియా ద్వారా ప్రజల ఫిర్యాదులకు మంత్రుల సత్వర పరిష్కారం

సామాజిక మాధ్యమం ప్రజా సంబంధాలలో సమర్ధవంతమైనది. కాని అది స్వయంగా సుపరిపాలనలో ఒక అంగంగా తయారవుతుందని ఎవరూ ఊహించలేదు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులు ఈ మాధ్యమాన్ని సంపూర్ణంగా వినియోగించుకుంటూ ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నారు.

విజయాలు

ముఖ్యమైన మంత్రిత్వ శాఖలలో సామాజిక మాధ్యమాల వ్యవస్థను సమర్ధవంతంగా వినియోగిస్తున్నారు.

ప్రత్యేక పథకాలు

స్వచ్ఛ భారత్

స్వచ్ఛ భారత్ ప్రధాన మంత్రి తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారత్ ను సాకారం చేయడం కోసం ప్రధాని ఈ పథకానికి ఒక ఉద్యమ రూపం కల్పించారు. దీనిలో ఒక దశ స్వచ్ఛ విద్యాలయాలు ఏర్పాటు చేస్తారు. దీనిలో భాగంగా ప్రతి విద్యా సంస్థలో బాలబాలికలకు విడిగా మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తారు. రెండవ దశలో గ్రామీణ ప్రాంతాలలో బహిరంగ మల మూత్ర విసర్జన లేకుండా చేసే ప్రయత్నం కొనసాగుతోంది. దీనితో పాటు ప్రతి నగరం, ప్రతి గ్రామంలో స్వచ్ఛత పాటించే కార్యక్రమం కూడా అమలవుతోంది.

విజయాలు

1. ఇప్పటి వరకు 2 లక్షల 61 వేల 400 విద్యా సంస్థలలో 4 లక్షల 17 వేల 796 మరుగుదొడ్లు నిర్మించారు.
2. 54 వేల 732 గ్రామాలను బహిరంగ మలమూత్ర విసర్జన నుంచి విముక్తం చేశారు.

నమామి గంగే

గంగా నదిని నిర్మలం, కాలుష్య రహితం చేయడానికి ఇది మహత్తరమైన ప్రణాళిక. ఈ పథకంలో భాగంగా గంగోత్రి నుంచి గంగా సాగర్ దాకా మొత్తం గంగా నది అంతటినీ మలిన రహితం చేయడానికి ఒక పథకం ప్రారంభించారు. దీని కోసం 20 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారు.

విజయాలు

ఈ పథకంలో భాగంగా గంగా నది ప్రవహించే ఉత్తరా ఖండ్, ఉత్తర ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, హర్యానా, దిల్లీ లో 231 పథకాలు జారీ చేశారు.

సంసద్ ఆదర్శ గ్రామ పథకం

ఈ పథకాన్ని పార్లమెంటు ద్వారా నిర్వహిస్తున్నారు. లోక సభ, రాజ్య సభ సభ్యులందరూ తమ నియోజక వర్గాలలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని ఆ గ్రామ సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తూ ఆ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా దిద్దితీర్చాలని ఆదేశాలు జారీ చేశారు. దీని కోసం కేంద్రం, రాష్ట్రాలు అమలు చేస్తున్న

పథకాలన్నింటినీ వినియోగించుకుంటూ, ప్రజల భాగస్వామ్యం ద్వారా ఆదర్శ గ్రామాలుగా మలుస్తారు. అయిదేళ్ల పాటు ప్రతి పార్లమెంటు సభ్యుడు రెండేసి గ్రామాలను దత్తత తీసుకోవాలి.

విజయాలు

1. మొదటి దశలో 701 మంది పార్లమెంటు సభ్యులు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని ఆదర్శ గ్రామంగా మలిచే ప్రయత్నం చేశారు.

2. ఈ పథకం కింద ప్రతి నియోజక వర్గంలో మూడు గ్రామాలను ఇలా ఆదర్శ గ్రామంగా మారుస్తారు.

అంతర్జాతీయ యోగ ఉద్యమ పథకం

2014 సెప్టెంబర్ 26న ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించాలని ప్రధానమంత్రి -**నరేంద్ర మోదీ** ప్రతిపాదించారు. కేవలం ఏడు రోజులలోనే 177 దేశాలు ఈ ప్రతిపాదనను బలపరిచాయి. 2014 డిసెంబర్ 11న జూన్ 21 ని అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ఐక్య రాజ్య సమితి ప్రకటించింది. అప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటిస్తున్నారు.

విజయాలు

1. 2015, 2016లో విదేశాంగ మంత్రిత్వ శాఖ ద్వారా 192 దేశాలలో యోగా దినోత్సవాన్ని పాటించారు.

2. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలో భారీ ఎత్తున యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు.

సామాజిక సామరస్యతా పథకం

2016 డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతి. ఈ సందర్భంగా సామాజిక సామరస్య పథకాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా డా. అంబేడ్కర్ జయంతిని భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయించారు.

* నవంబర్ 26 ను రాజ్యాంగ దినంగా పాటించారు. దీని కోసం ప్రత్యేకంగా పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేశారు.

* మహు రైల్వే స్టేషన్ పేరును బాబా సాహెబ్ అంబేద్కర్ రైల్వే స్టేషన్ గా మార్చారు.

* బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్మరణార్థం దిల్లీలో స్మారక కేంద్రానికి శంకుస్థాపన చేశారు.

* బాబా సాహెబ్ అంబేద్కర్ స్మారక తపాలా బిళ్ల, నాణాలు జారీ చేశారు.

* 125 మంది దళిత పరిశోధక విద్యార్థులను బాబా సాహెబ్ విద్యాభ్యాసం చేసిన కొలంబియా, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కు పంపించారు.

విజయాలు

ఈ జయంతిని నిర్వహించడం కోసం 2015-16లో 125 కోట్ల రూపాయలు కేటాయించారు.